# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## నిజం గెలవాలని వెంకన్న ఆశీస్సులందుకున్న భువనేశ్వరి

తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి "నిజం గెలవాలి"యాత్రకు ముందు మంగళవారం ఉదయం వెంకన్నను దర్శించుకున్నారు. ఆమె చేపడుతున్న యాత్ర జయప్రదం కావాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు చెప్పారు. ఎంఎల్సిలు,తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, రవి నాయుడుతో కలసి ఆమె స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం నేరుగా నారావారిపల్లికి వెళ్ళారు.

## నాటు బాంబు పేలి వ్యక్తి మృతి

బంగారుపాళ్యం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

అడవి జంతువుల వేట కోసం వినియోగించే నాటు బాంబు పేలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గడ్డంవారి పల్లెలో చోటు చేసుకుంది. స్థానిక నాగరాజారావు కథనం మేరకు వివరాలిలావున్నాయి. పెరుమాళ్ళపల్లెకు పంచాయతీ గడ్డంవారిపల్లెకు చెందిన చిరంజీవి(36) అనే వ్యక్తి వద్ద ఇంటి వద్ద నాటు బాంబు తయారు చేస్తూ ప్రమాదశాత్తు పేలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. బాంబు పేలడంతో చిరంజీవి తల నుజ్జు నుజ్జు కావడంతో అక్కక్కడే మృతి చెందాడు. శవపరీక్ష నిమిత్తం మృత దేహాన్ని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రి ర తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా మృతునికి కుమారుడు వుండగా భార్య కొన్నేళ్ల క్రితం భర్తను వదిలి వెళ్ళిపోయింది.



మృతి చెందిన చిరంజీవి(ఫైల్‌ఫోటో)

# అటు భక్తుల భద్రత... ఇటు స్వామిచెంత సేవకులు

### ప్రశాంత వాతావరణంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

దేవదేవుడు....ఆపదమొక్కులవాడు శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజుల పాటు ప్రశాంతంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో రోజువారీగా జరిగే వాహనసేవలు ఒక ఎత్తయితే ,ఐదవరోజు రాత్రి గరుడసేవ, చివరిరోజు చక్రస్నానమహోత్సవం మరో ఎత్తు. అత్యంత ప్రధానమైన చక్రస్నానంరోజు భక్తులు లక్షలసంఖ్యలో పుష్కరిణికి చేరుకున్నారు. సోమవారం ఉదయం స్వామివారి పుష్కరిణిలో జరిగిన చక్రస్నానమహోత్సవం అత్యంత పోలీసుభద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది. తొలినుండి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి, అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ ,టిటిడి విజిలెన్స్ అధికారులు,సిబ్బంది పక్కాప్రణాళికతో భక్తులను క్రమబద్ధీకరించారు. బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిదిరోజులు ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం మొత్తం స్వామివారి చెంత అటు సేవకులుగా ,ఇటుభక్తులుగా పునీతులయ్యారు. ప్రశాంతంగా ముగించేలా చక్కగా సేవలందించారని లక్షలాదిమంది భక్తులు ఆనందపరవశులయ్యారు.

## పార్వేట ఉత్సవంలో వేటాడిన శ్రీనివాసుడు



తిరుమల,అక్టోబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:

నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు మలయప్ప స్వామి తిరుచ్చి పై పాపవినాశనం మార్గంలోని పార్వేట మండపానికి చేరుకుని సంప్రదాయంగా వేటాడారు. ఆనాటి రోజులు గుర్తుచేసుకుంటూ మలయప్ప స్వామి తరుపున ఆలయ అర్చకులు వెండి ఈటె వేసి కొంతదూరం ముందుకు వెళ్లి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓలోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## నేతన్నకు అండగా జగనన్న

### మంత్రి రోజా



గడపగడపలో పాల్గొన్న మంత్రి రోజా

పుత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతన్నలకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. మంగళవారం సాయంత్రం మరమగ్గాల కార్మికులు అధికంగా నివశించే గేట్‌పుత్తూరులోని ఏడో వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మరమగ్గాలను కేటగిరీ నాలుగు నుంచి మూడుకు మార్చడం వల్ల ప్రతి నెల నేతన్నలకు విద్యుత్ ఛార్జీలు అధికంగా వచ్చేవని తెలిపారు. ఈ విషయమై నగరికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను మరమగ్గాలకు విద్యుత్ బిల్లులు తగ్గించాలని కోరగా ఆ మేరకు తగ్గించిన విషయాన్ని మంత్రి స్థానికులకు తెలిపారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు డ్రైనేజీ సమస్యను ఆమె దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డిని ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఇవి నిరాటంకంగా కొనసాగాలంటే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసిపిని, తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్‌లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ వి.ఎం.మాహీన్, కౌన్సిలర్లు ఏకాంబరం, కె.నరసింహారావు, జాన్ కెనడీ, నాయకులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, కె.టి.ప్రసాద్‌రెడ్డి, చక్రపాణి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నారావారిపల్లిలో నారా భువనేశ్వరి

చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మెట్టినిల్లు నారావారిపల్లిలో మంగళవారం నారా భువనేశ్వరి తమ కులదైవమైన నాగాలమ్మ, గ్రామదేవత సత్యమ్మలను దర్శించుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ నారావారిపల్లిలో బుధవారం నుండి ఆమె "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగా ఇక్కడికి చేరుకున్న ఆమె తమ కులదైవం, గ్రామదేవతలను దర్శించుకుని అత్తమామలు నారా కర్జూరనాయుడు, నారా అమ్మణమ్మ సమాధుల వద్దకు చేరుకుని ఘన నివాళులర్పించారు. నారావారిపల్లిలోని స్వగృహంలో ఇక్కడికి చేరుకున్న ప్రజల కష్టాలను తెలుకున్నారు. అదేవిధంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు అగరాల వద్ద నిర్వహించతలపెట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమంపై చంద్రగిరి ఎమ్‌ఎల్ఏ అభ్యర్థి "పులివర్తి నాని" ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. "నిజం గెలవాలి" కార్యక్రమం విజయవంతం చేయడానికి చేపడుతున్న చర్యలపై ఆరాతీస్తూ పలు సూచనలు చేశారు. అంతకుముందు పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఇస్రో ఆధ్వర్యంలో మరో ప్రైవేటు రాకెట్ ప్రయోగానికి సిద్ధం



శ్రీహరికోట (తడ), అక్టోబర్ 24 ప్రభాతవార్త

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రైవేటురాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇంతకుముందు శ్రీహరికోట నుంచి హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ సంస్థ ఒక సింగిల్ స్టేజ్ దశ కలిగిన రాకెట్‌ను ప్రయోగించి ఉంది. అయితే ఈ సారి నాలుగు దశల నిర్మాణం కలిగిన కొంచెం పెద్దదైన రాకెట్‌ను ఈ సంస్థ రూపొందించింది. ఇటీవల ఇస్రో ప్రైవేటు సంస్థలకు రాకెట్ల తయారీని చేపట్టడానికి కూడా విరివిగా అనుమతులు ఇస్తోంది. ఒకేసారి ఐదు పిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రైవేటుగా తయారు చేసుకొని షార్ నుంచి ప్రయోగించడానికి అనుమతులు ఇచ్చింది. గగన్‌యాన్ ముందస్తు టివి-డి1 ప్రయోగానికి ముందు శ్రీహరికోటలోనే ప్రైవేటు సంస్థలతో ఇస్రో ఉన్నతస్థాయి ప్రతినిధులు ఒప్పందాలు చేసుకున్నారు. దీనికి తగ్గట్లే స్కైరూట్ వారు కూడా మరో రాకెట్‌ను సిద్ధం చేశారు. కేంద్రమంత్రి జితేంద్రసింగ్ స్కైరూట్ ప్రతినిధులు, అక్కడ పనిచేసే కొందరు విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్తలు మీడియా ముందు మంగళవారం విజయదశమి పర్వదినం సందర్భంగా ఈ రాకెట్‌ను పరిశీలించారు. ఇది త్వరలోనే శ్రీహరికోటను చేరుకొని ఇక్కడి నుంచి నింగికి ఎగురుతుందా ? మరో ప్రాంతం నుంచి ప్రయోగించే అవకాశం ఉందా ? అనేది ఇంకా స్పష్టం కాలేదు.

స్కైరూట్ రాకెట్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, తదితరులు

## క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు క్యాంపు ఫైర్ లైటింగ్‌లో మంత్రి రోజా

నగరి, అక్టోబరు 24 ప్రభాతవార్త:



నగరి కేవీకే మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు సోమవారం సాయంత్రం క్యాంపు ఫైర్ లైటింగ్ కార్యక్రమంలో మంత్రి రోజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రావు వెంకట్రావు, చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.వెంకటస్వామి, చిత్తూరు జిల్లా సెక్రటరీ బాలాజీ, నగరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ రవిబాబు, నగరి మండల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.మోహన్, సెక్రటరీ నిజాముద్దీన్, అడ్వైజర్ అవినాష్‌రెడ్డిలకు మంత్రి శాలువలు కప్పి మెమెంటోతో సన్మానించారు.

## ముత్యాలమ్మకు శెనగ మాల అలంకారం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆలయాల్లో దసరా సందర్భంగా ఘనంగా పూజలు,అభిషేకాలు,అలంకారాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా ఊరూవాడ దుకాణ దారులు ఆయుధ పూజలు జరిపారు.అలాగే ముత్యాలమ్మగుడిలో వెలసిన అమ్మవారికి ముడిశెనగలతో తయారు చేసిన మాలలతో ప్రత్యేకాలంకారం నిర్వహించారు.ఈ ఆలంకారం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ ఆలంకారం సందర్భంగా చైర్మెన్ శ్రీనివాసులు పాల్గొని నిర్వాహాకులు,అర్చకులకు అభినందించారు. విజయదశమి సందర్భంగా ఆలయం కిటకిటలాడింది. శ్రీకాళహస్తిలోని బజారువీధిలో మంగళవారం మహాలక్ష్మి, మహాశక్తి, మహాసరస్వతి అలంకారం జరిపారు. ఉభయదారులు ముచ్చెలి మునిరాజముచ్చేలి సురేంద్రబాబులు హాజరై పూజలు జరిపారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో ఎల్లమ్మ

చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు మంగళవారం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి, ఈఓ సిఆర్.తిమ్మారెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ఉత్సవాలలో అమ్మవారి వాహన సేవలను రద్దు చేసి ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ అర్చకులు సూరి స్వామి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో మహిషాసుర మర్ధిని అలంకరణలో తీర్చిదిద్ది ఊంజల్‌పై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ భక్తుల భజనలతో అమ్మవారు ఊంజల్‌పై సేదదీరారు. ఈ సేవకు తిరుమలకు చెందిన మణ్యం మునిరెడ్డి దాతగా వ్యవహరించారు.

# కాణిపాకంలో ఘనంగా శమిపూజ, గ్రామోత్సవం

### -ముగిసిన దసరా ఉత్సవాలు

కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారికి మహిషాసుర మర్ధిని అలంకారం, శమిపూజ, గ్రామోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. గత నెల 15 నుండి ఆలయంలో దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా చివరిరోజు విజయదశమి సందర్భంగా ఆలయంలో శ్రీమరగదాంభిగా అమ్మవారికి మహిషాసుర మర్ధిని అలంకారం, శమిపూజ, గ్రామోత్సవం నిర్వహించారు. ఈమేరకు ఆలయ అర్చకులు ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించి ధూపధీప వైవేద్యాలను సమరించారు. అనంతరం అమ్మవారిని మహిసాసుర మర్ధినిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఆలయంలో సామూహిక కుంకుమార్చన, శమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అలాగే రాత్రి అమ్మవారిని అలంకరించిన ప్రత్యేకపల్లకిపై వుంచి మంగళవాయాద్యాల నడుమ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇదిలా వుండగా ఆలయ ప్రాంగణంలోని జమ్మిచెట్టువద్ద ఉదయం శమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా సోమవారం అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహించారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తుల మదినిండా ఆనందం

### -చక్కటి ఏర్పాట్లతో సంతృప్తికర దర్శనం -టిటిడి ఛైర్మన్ భూమన



తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి,జిల్లా యంత్రాంగం అందరిసహకారంతో ,సమన్వయ పనితీరుతో స్నేహపూర్వక వాతావరణంలో దేవుని బ్రహ్మోత్సవాలు నిర్వహించగలిగామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికమాసం రావడంతో సాలకట్లవార్షిక, నవరాత్రి రెండు బ్రహ్మోత్సవాలు జయప్రదంగా నిర్వహించి,భక్తులకు సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం చేయించామన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,బోర్డు సభ్యులు, జఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్‌తో కలసి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. వాహనసేవల ముందు మునుపెన్నడూ లేనివిధంగా కళాప్రదర్శనలు గొప్పగా, ఆకర్షణగా నిలిచాయన్నారు.ఇంకా పలు సేవలందించి భక్తుల్లో ఆనందం చూశామన్నారు.



# ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

సదుం, అక్టోంబరు24ప్రభాతవార్త

మండల పరిదిలోని వివిద దేవాలయాలలో గత 9 రోజులుగా జరిగిన నవరా త్రి ఉత్స వాలు మంగళవారం నాటికి ముగిశాయి. జాంద్రపేటలోని శ్రీశ్రీశ్రీ రామలింగచౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు రఘునాధరావు ప్రతి రోజు ఉదయం సాయంత్రం కుంకుమపూజ చేయించారు. అమ్మవారికి వివిధ రకాల అలకంరనలతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా యగ్రాతివారిపల్లెలోని చదమమ్మ ఆలయంలో మంత్రి పెద్దిరెడ్డి కుటుంబీకులచే ప్రతి రోజు ప్రత్యేక పూజలు జరిగాయి. బూరగమంద పంచాయతీ లోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలోను, పచ్చారుమాకులపల్లెలోని శ్రీగంగాపురమ్మ ఆలయంలోను ప్రతిరోజు విశేస పూజలునిర్వహించారు. మంగళవారం జరిగిన పూజలలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వైకాపా నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గార్గేయనది ఒడ్డున ఉన్న శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమన్యస్వామి వారి ఆలయంలో మంగళవారం

ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి వార్లను విశేషంగా అలంకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆద్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సదుంలోని సదుమమ్మ ఆలయంలో నడిగడ్డ, కల్లూరు మతుకువారిపల్లెల గ్రామాలకు చెందిన వారు పూజలు చేశారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో శరణ్ణవరాత్రి ఉత్స వాలు ముగిశాయి. కొత్తపల్లెలోని వెంకటేశ్వరస్వామి పాదాల వద్ద ఉన్న ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. సదుంలోని సాయిమందిరంలో విజయదశమి సందర్భంగా ఉదయం నుంచి అభిషేకాలునిర్వహించి, భజనలు చేశారు. ఆలయ నిర్వహక అధ్యక్షుడు నాగబూషణరెడ్డి ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

24సదుం2ః ప్రత్యేక అలంకరణలో సుబ్రమణ్యస్వామి వారు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవ స్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకా నికి ఓ భక్తుడు మంగళవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూ రు పంత్రాంపల్లెకు చెందిన ఎన్.కోదండరెడ్డి అనే భక్తుడు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాత లు విరాళ మొత్తాన్ని కుటుం బసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉన్నత భావాలు గల వ్యక్తులు కావాలి



సదుం, అక్టోబరు24ప్రభాతవార్త

పిల్లలు సమాజంలో ఉన్నత భావాలు గల వ్యక్తులు కావాలని మాతృ సేవా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు ఎం.విశ్వనాద్ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని మొరవపల్లె పంచాయతీ గాదేవారిపల్లె, ఎస్టీ కాలనీ గ్రామాలకు చెందిన ఎస్టీ మరియు బీసీ విద్యార్థులకు వస్త్ర వితరన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సదుం, పాకాల, ఐరాల మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద ,పేద విద్యార్థులైన ఎస్టీ, బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన బాల బాలికలకు నిరంతరం పాఠశాలల్లో ఉండే విధంగా ప్రోత్స హిస్తున్నామన్నారు. ప్రతి విద్యాసంవత్స రంలో సంస్త ద్వారా విద్యా సామాగ్రి పంపిణీ, వస్త్ర వితరనచేస్తున్నామని చెపాప్పరు. బాల్యవివాహాల ముందస్తు నిర్మూలన, బడి బయటి పిల్లలను బాలకార్మికులను తిరిగి బడిలో చేర్పిస్తున్నామన్నారు. నిరాదరణకు గురిఅయిన బాలలకు నగదు ప్రోత్సా హకమును అందిస్తూ బాలల హక్కుల పరిరక్షింపచేస్తున్నామని చెప్పారు. విద్యార్థులను సమాజంలో ఉన్నత బావాలు కలిగిన వ్యక్తులుగా తయారు చేయడానికి , బాలల్లో ఆత్మ విశ్వాసంతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి గ్రామ సభ్యుల, ఉపాధ్యాయుల, ప్రజాప్రతినిదుల, సామాజిక కార్యక్తలసమన్వయంతో మాతృసేవా సంస్థ అహర్నిశలు కృసి చేస్తోందన్నారు. దాతలు పచ్చార్ల జయచంద్రనాయుని80 జీన్స్ ప్యాంట్లు అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామమూర్తి, గోపాలు, ధనంజయలు, ప్రశాంతి, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ఒకరికి గాయాలు

నాయుడుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త



నాయుడుపేట పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. మోటార్‌బైక్‌పై వెళుతున్న దొడ్డల అజయ్ అనే వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లి పోయింది. ప్రమాదంలో గాయపడి రోడ్డుపై పడి ఉన్న అజయ్‌ని స్థానికులు ప్రైవేటు అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స లు అందించారు.

## ఓంశక్తి ఆలయంలో ముగిసన దసరా ఉత్సవాలు

బంగారుపాళ్యం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



బంగారుపాళ్యం రాజా వీధిలో వెలసిన ఓంశక్తి ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్స వాలు సోమవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ప్రతి రోజూ ఆలయంలో అమ్మవారు ఒక్కో అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి అలంకరణతో భక్తులను కటాక్షించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాత్రి అమ్మవారి ఉత్స వ మూర్తులు వివిధ పుష్పాలు విద్యుద్దీపాలతో అలంకరించి మంగళవాయిద్యాల నడుమ బాణా సంచా పేలుస్తూ ఊరేగించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రపాలక ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి. కుమారరాజా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఎంబి.పద్మావతి, సర్పంచ్ ఎంపీ ఉమాదేవి కృష్ణామూర్తి, ఉపసర్పంచ్ కామరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపీ ట్రేడ్ సెల్ కన్వీనర్‌గా శ్రీధర్ చౌదరి నియామకం

తవణంపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



జిల్లా బిజెపీ ట్రేడ్ సెల్ కన్వీనర్‌గా మండలంలోని ఉత్తర బ్రాహ్మణపల్లెకు చెందిన టి.శ్రీధర్ చౌదరిని నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.జగదీశ్వరనాయుడు సోమవారం ఉత్వర్వులు జారీ చేశారు. ప్రస్తుత బిజెపీ జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా వున్న శ్రీధర్ చౌదరి పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనను జిల్లా బిజెపీ ట్రేడ్ సెల్ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బిజెపీ ట్రేడ్ సెల్ కన్వీనర్‌గా నియమించిన జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్, నాయకులు శ్రీనివాసులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీధర్ చౌదరి తెలిపారు. ఈయనను పలువురు పార్టీ నాయకులు అభినందించారు.

## శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకారంలో కట్టమీద గంగమ్మ

ఐరాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



మండలంలోని తెల్లగుండ్లపల్లె గ్రామ సమీపంలోని వెలసిన కట్టమీదగంగమ్మ (వడ్డపాటి ముసలమ్మ) దేవస్థానంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం అమ్మవారు శ్రీరాజరా జేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఈనెల 15 నుండి జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా చివరి రోజు ఆలయంలో అమ్మవారికి శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెల్లగుండ్లపల్లె, ఐకె.రెడ్డి పల్లె గ్రామస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి శ్రీదుర్గా దేవిగా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కలి ్పంచారు. ఈసందర్భంగా దేవస్థానం తరపున భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇదిలా వుండగా సోమవారం అమ్మవారికి శ్రీమహిషాసుర మర్దిని అలంకారం నిర్వహించారు.

## దసరా మహోత్సవాల్లో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట : నాగరాజరెడ్డి

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 24 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించబడ్డ దసరా మహోత్స వాల్లో భక్తుల సౌకర్యాలకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు ఛేర్మన్ నాగ రాజరెడ్డి తెలిపారు. ఆలయంలో ఈనెల 15నుంచి 23వరకు దసరా మహోత్స వాలు నిర్వహించామనీ, గతంలో ఎన్నడూ లేని విధంగా విశేష సంఖ్యలో వచ్చిన యాత్రీకులకు అన్నదాన కార్యక్రమం చేపట్టా మన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డిల ఆధ్వర్యంలో బోయకొండ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. నూతనంగా ఏర్పడ్డ ధర్మకర్తల కమిటీ పెద్దిరెడ్డి కుటుంబం అండదండలతో బోయకొండను అత్యున్నత స్థానానికి తీసుకెళతామన్నారు. దసరా మహోత్స వాలు దిగ్విజయం చేసిన వేదపండితులు, అర్చకులు, అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇఓ చంద్రమౌళి, దర్మకర్తల మండలి సభ్యులు రాజేష్, భారతీసురేష్ తదితరులు హాజరయ్యారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## వైభవంగా ముగిసిన దసరా ఉత్సవాలు



కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని గూడలి, కోట, శ్యామసుందరం ప్రాంతాల్లో శరన్నవరాత్రి ఉతనసవాలు వైభవంగా ముగిశాయి. దసరా సందర్భంగా పల్లెలు, పట్టణం అనే తేడా లేకుండా సందడి నెలకొంది. ఉపాధి రీత్యా బయటి ప్రాంతాలకువెళ్లిన వారు సొంతూళ్లకు చేరుకొని అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గూడలిలోని చాముండేశ్వరిదేవికి, కోటలో కోటమ్మ తల్లికి పెద్దఎత్తున మొక్కులు చెల్లించారు. ఆలయాల ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడింది. గూడలిలో సోమవారం బిందె కలశాలు, పూజా కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త ఆశం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు జయజయ ధ్వానాల మధ్య అమ్మవారిని కనులారా తిలకించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. తప్పెట్లు, తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణా సంచా వేడుకలు, డిజె సౌండ్ సందడితో అమ్మవారి గ్రామోత్స వం వైభవంగా జరిగింది.

## రె.వ స్వరూపరాజన్‌కు పట్టాభిషేకం

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని హోలీప్రేయర్ చర్చిలో దివంగత రెవరెండం డాక్టర్ అభిలాష్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిషప్ మైఖేల్ బెన్హార్, చంద్రశేఖర్, దయాసాగర్, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా అభిలాష్ సంఘ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయిఆ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. అనంతరం అభిలాష్ నిర్వహిస్తున్న గురుతర బాధ్యతలను ఆయన సోదరుడు రె.వ స్వరూపరాజన్‌కు అప్పగిస్తూ గురుపట్టాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిషప్ దయాసాగర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో బాధ్యతాయుతమైన పదవిలో చిన్న వయస్సులోనే అందుకున్నావని, ఆ బాధ్యతకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. మరో అతిథి డాక్టర్ రె.వ ప్రదీప్‌కుమార్ తన 40 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరి సుజాత, కోట, చిట్టమూరు, చిల్లకూరు మండలాల పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు



నాయుడుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెలసి ఉన్న గ్రామదేవత శ్రీపోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గంధవల్లి సిద్ధయ్య, కమిటీ సభ్యులు, దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు నిర్వహించారు. అమ్మవారిని మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అర్బన్ సిఐ నరసింహారావు అమ్మణ్ణిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవతా కిషోర్, హరి, అర్చకులు గణపతి, సిబ్బంది ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాలు ఢీ : ఇద్దరు మృతి..

### మరో ఇద్దరికి తీవ్రగాయాలు - ఒకరి పరిస్థితి విషమం

నాయుడుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

నాయుడుపేట మండలం బిరదవాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామానికి చెందిన కార్తీక్, ఆనంద్‌బాబులు మోటార్‌బైక్‌పై వెళ్లి నాయుడుపేటలో పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. మార్గం మధ్యలో బిరదవాడ జాతీయ రహదారి సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన మోటార్‌బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కార్తీక్ (22), మరో వలస కూలీ మృతిచెందగా, ఆనంద్‌బాబు, సంతోష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలంలో ట్రాఫిక్ జామ్ కాకుండా తగు చర్యలు చేపట్టారు. సంఘటన స్థలంలో ప్రమాదానికి గురైన రెండు మోటార్‌బైక్‌లు నుజ్జునుజ్జయ్యాయి. జాతీయరహదారిపై మోటార్‌బైక్‌లు చెల్లాచెదురుగా పడిపోవడంతో పాటు మృతదేహాలు, గాయపడిన వారితో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కృష్ణపట్నంవాసి పెరియవట్టుకుప్పంలో మృతి

తడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త



ముత్తుకూరు మండలం కృష్ణపట్నానికి చెందిన రామ్‌నగర్ నివాసి అక్కయ్యగారి బాబు (22) అనే యువకుడు సోమవారం తడ మండలం పెరియవట్టు వద్ద మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు, ఈ యువకుడు నెల్లూరులో తాను ప్రేమించిన అమ్మాయి వేరొకరిని పెళ్లి చేసుకున్న కారణంగా మనస్తాపం చెంది పురుగులమందు తాగాడు. అక్కడి ప్రభుత్వాసుపత్రిలో మృతుని పెద్దమ్మ చేర్పించింది. అయితే ఒకరోజు మాత్రమే చికిత్స పొంది ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రి నుంచి వచ్చేసి నాలుగురోజుల క్రితం తన చిన్నమ్మ ఉన్న తడ మండలం పెరియవట్టుకుప్పం చేరుకున్నాడు. ఇక్కడ తీవ్ర అస్వస్థతకు గురై అనంతరం తాను తిరిగి నెల్లూరుకు వెళ్లిపోతానని చిన్నమ్మ కుటుంబ సభ్యులను నమ్మించి, అక్కడి నుంచి కూడా బయటపడ్డాడు. అయితే పెరియవట్టు సమీపంలోని ఒక చెరువు వద్ద ఇతను మృతిచెంది ఉన్నట్లు గ్రామస్థులు కనుక్కొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం మృతుని చిన్నమ్మ ఎం.బుజ్జమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తడ ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో వెళ్లి శవాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సూళ్లూరుపేటలో పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

దొరవారిసత్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న దేవాలయాల వద్ద శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యుద్దీప అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. మంగళవారం దసరా ఉత్స వాలు నిర్వహించారు. వాహనాలతో పాటు ఇళ్లలోని పరికరాలకు ఆయుధ పూజ ఏర్పాటు చేశారు. మహిళలు భారీఎత్తున దేవాలయాల్లో పూజలు చేశారు.

## జగనాసుర పత్రాలను దగ్గం చేసిన తెదేపా

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మాజీ సిఎం నారా చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసు కు నిరశనగా సోమవారం రాత్రి వెంకటగగిరిలో మాజీశాసన సభ్యులు కురుగోండ్ల రామకృష్ణ నివాసం వద్ద సైకో పోవాలని అని రాసిన పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, మాజీ ఎఎంసీ ఛైర్మెన్, రాజశేశ్వరరావు, సిసినాయుడు, యువత కార్యదర్శి కె.వీ ప్రసాద్ నాయుడు, ఆనంద్, సుధాకర్, చెంగల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరాచక పాలనకు ఓటుతో సమాధానం

### మాజీ ఎమ్మెల్యే పాశం సునిల్‌కుమార్

గూడూరు. అక్టోబర్ 24 ప్రభాతవార్త

ప్రజా స్వామ్య దేశంలో అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పాలని మాజీ శాసన సభ్యులు పాశం సునిల్‌కుమార్ చెప్పారు. సోమవారం రాత్రి గూడూరులో సైకో పోవాలి ..అని రాసిన పత్రాలను మంటల్లో దహనం చేశారు. దేశంలో రావణాసుర దహనం, మనం చేద్దాం జగనాసుర దహనం పేరట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పోలీస్ అధికారి నియోజకవర్గంలో తెల్లరాయి రవాణాలో కీలక పాత్ర పోషిస్తూ తమకు డబ్బు ఇవ్వనది ఒప్పకొనేది లేదని అంటున్నారని సోషల్ మీడియాలో కధనాలు వస్తున్నాయన్నారు. మా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగితే అందుకు పోలీసులే బాధ్యతులు అవుతారని పేర్కొన్నారు. రాష్టంలో అండేకర్ రంచించన రాజ్యాంగం అమలు కావడం లేదని రాజారెడ్డి రాజ్యాంగం అమలు అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, పులిమి శ్రీనివాసులు, కొందూరు వెంకటశ్వర్లు, కౌన్సి లర్‌వాటంబేటి శివకుమార్, గాయం రమణయ్య, జనార్దన్ రెడ్డి, అమరయ్య, పెంచలయ్య, వేమల సునిల, రాష్ట్ర మహాళా కార్యదర్శి, గుండాల భారతి, గుండాల శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కలివేలమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడాలి

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

గ్రామ శక్తి స్వరూపరాణి కలివేలమ్మ తిరునాళ్లు సందర్భంగా భక్తులకు జాకెట్లు, గాజుల, పసపు కుంకమలను సీనియర్‌న్యాయవాది వైసిపి నేత లక్కమునేని కోటీశ్వరరావు, దంపతులు పంపిణీ చేశారు. తాను ప్రతి ఏడాది అమ్మవారి సేవలో భాగంగా ఈ పద్దతిని కోనసాగిస్తున్నాని పేర్కొన్నారు. కలివేలమ్మ ఊంజల సేవ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో కౌన్సి ర్లు, పూజ లక్ష్మీ, వైసిపి నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ముగిసిన దసరా వేడుకలు

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

గూడూరులోని పలు దేవాలయాల్లో శవన్నవ రాత్రి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. అమ్మర్లు ఈ తొమ్మిది రోజుల పాటు భక్తులకు పలు రూపాల్లో దర్శనిమిచ్చారు. విద్యుత్ దీపఅలంకారణంతో ఆలయాలను అందంగా తీర్చిద్దిదారు. శ్రీసాయి సత్సంగ నిలయం, విజయదుర్గ ఉప పీఠము నందు దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు వైభవంగా నిర్వహించారు. చివరి రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనిమిచ్చారు. విజయదుర్గ అమ్మ వారు ,గణపతి అంజేనీయ స్వామి సాయిబాబా, వెంకటేశ్వరస్వామి వారిని గ్రామోత్సవం గ్రామ పుర వీధులోల ఊరెగించారు. ఈ సందర్భంగా కేరళబ్యాండ్ కోలాటం, తీన్మార్ తప్పెట్లు, కీలు గుర్రాలు, మంగళవాయిద్యాలు బాణా సంచా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకష్ణ ధర్మరాజుల స్వామి దేవస్దానంలో స్దానిక శాసన సభ్యులు డా.వెలగపల్లి వర ప్రసాద్‌రావు ,ఎమ్మేల్సీ మేరిగమురళిధర్ పాల్గొన్నారు.

## రాక్షస పాలన అంతం కావాలి

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కుట్ర, కక్షపూరిత రాజకీయాలు చేస్తూ అన్యాయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసిన జగనాసుర పాలన అంతం కావాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సోమవారం రాత్రి కోటలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సైకో పోవాలి అని రాసిన పత్రాలను మంటల్లో దహనం చేశారు. మనం చేద్దాం జగనాసుర దహనం అంటూ లోకేష్ ట్విట్టర్ వేదికగా చేసిన నినాదాన్ని అందుకున్న టిడిపి శ్రేణులు ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా అరాచక విధ్వంస పాలన కొనసాగిస్తున్న సైకో పోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోట మండల టిడిపి కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, కోట పట్టణ అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్, ఎంపిటిసి దారా సురేష్, వెంకన్నపాలెం సర్పంచ్ కె.మధుయాదవ్, నాయబ్ రసూల్, మండల మైనార్టీ సెల్ నాయకులు మస్తాన్‌బాషా, టిడిపి అధికార ప్రతినిధి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, నంద మోహన్ తదితరులు పాల్గొన్నారు.

..................

# తిరుపతి డివిజన్

## వైసిపికి ప్రజలు బుద్ది చెబుతారు : గంజి మాధవయ్య



పుత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు పుత్తూరు పట్టణం, మండలంలోని పలు చోట్ల సోమవారం రాత్రి జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. పరమేశ్వరమంగళం పంచాయతీలో ఇందుమతి, సుధాకరనాయుడు ఆధ్వర్యంలో సిఎం జగన్ చిత్రపటాలను తగులబెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సైకో పోవాలి, సైకిల్ రావాలని, చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిపి గంజి మాధవయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఫోటోలు, వైసిపి కరపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని, హత్యానేరంలో వైసిపికి చెందిన నిందితులు బెయిల్‌పై దర్జాగా బయట తిరుగుతుంటే చంద్రబాబుకు మాత్రం బెయిల్ రాకపోవడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డి.రవికుమార్, బాలాజీ, నాయకులు ప్రసాద్‌నాయుడు, గజపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలికి జనసేన మద్దతు

**-చంద్రబాబు-పవన్ కలయిక రాష్టానికి అవసరం-చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్**



తిరుపతిటౌన్,అక్టోబర్ 24 ప్రభాతవార్త : చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాన్‌ల కలయిక రాష్టానికి ఎంతో అవసరమని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన నారా వారిపల్లెలో చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య అనేక అంశాలు చర్చకు వచ్చాయని, బుధవారం నుండి భువనేశ్వరి చేపట్టనున్న నిజం గెలవాలి కార్యక్రమానికి జనసేన సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. చంద్రబాబునాయుడు చేయని తప్పుకు కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టారని, టిడిపి-జనసేనకు దేవుడితో పాటుగా, ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు వుందన్నారు. ప్రభుత్వ విధానాలపై ఉమ్మడి పోరాటం చేయాలని ఆమె కోరారని ఆయన తెలిపారు.

## సహకారం లేకపోతే పనిచేయలేం..స్టాఫ్‌నర్సులు

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తొట్టంబేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రివేళల్లో విధులు నిర్వహించాలంటే ఎవరైనా సహకారం ఉండాలని లేకుంటే తాము పనిచేయలేమని తొట్టంబేడు డిడిఓ, జగనన్న సురక్ష నోడల్ అధికారిణి డాక్టర్ తేజేశ్వరికి స్టాఫ్‌నర్సులు నీరజ, హేమ, రేఖలు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా స్టాఫ్‌నర్సులు మాట్లాడుతూ విధులు నిర్వహించాడానికి తమకేమీ అభ్యంతరం ఏమీ లేదని అయితే రాత్రివేళల్లో ఒంటరిగా విధులు నిర్వహించడం ఇబ్బంది కరంగా మారిందన్నారు. తమకు తోడుగా ఎవరైనా ఉంటే రాత్రివేళల్లో కూడా వైద్యసేవలు అందించడానికి తమకేమీ అభ్యంతరం లేదని ఆస్పత్రిలో డెలివరీలు చేయడానికి కూడా ఆపరేషన్‌థియేటర్‌కూడా సిద్దంగా ఉందని స్టాఫ్‌నర్సులు తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో పాములుబెడద ఎక్కువగా ఉందని తమకు విషసర్పాలవల్ల తమకేమన్నా ప్రాణనష్టం జరిగితే దిక్కెవరని వాపోయారు. ఒక్కరే డ్యూటీ చేయలేమని, వెంటనే రాత్రివేళల్లో వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ డిడిఓకు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై డిడిఓ మాట్లాడుతూ దీనిపై డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరికి తెలియజేస్తామన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న ఎంఎల్‌ఏ



శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో ముగింపు సందర్భంగా పట్టణంలో వెలసిన కన్యకాపరమేశ్వరిదేవి అమ్మ వారిని, బహదూరుపేటలో వెలసిన కన్యకాపర మేశ్వరి దేవి అమ్మవారిని మరియు కొత్తపేటలో వెలసిన శీతాలమ్మ అమ్మవారిని ఎంఎల్‌ఏ బియ్యపు మధు సూధన్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు ఆలయ నిర్వాహకులు అమ్మవారి తీర్ధప్రసాదా లను అందించి ఘనంగా సత్కరించారు.

## అన్నదానం మహాదానం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : పివిరోడ్డులో వెలసి ఉన్న అంకాళమ్మ ఆలయం వద్ద విజయదశమిని పురస్కరించుకుని మరాఠీ పాలెం వాస్తవ్యులు అయిన బాలాజీరావు, యశ్వంత్‌రావు, గణేష్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సహాయ సహకారాలు అందించిన క్రాంతి కుమార్. డాక్టర్ కృపానిధి, ఉమేష్‌రావు, ఉపేందర్‌రెడ్డి, రాజ శేఖర్‌రావు, రాఘవేంద్ర, గణేష్ బాబు, వినీత్ రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, వినోద్‌రావు, అనూష, షర్మిళ, కల్పన, శ్రీరాం, అరుణ్, అమర్ నాథ్, శివ కుమార్ రెడ్డి, నాగేంద్ర, వరప్రసాద్,లీలామోహన్, దిలీప్, మయూర్‌ప్రసన్న, కార్తీకేయన్, చేతలిశర్మ, జయంత్‌సింగ్, ఆనంద్, దీపన్యయాదవ్, జయగణేష్, హరిహరకుమార్, శివప్రసాద్, వినోద్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి భూమిపూజ



తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని తంగేళ్ళపాళెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయానికి మంగళవారం మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీ వీనాయుడు ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ తన సొంత గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించడం ఎంతో సంతోషమన్నారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శాఖమూరి చెంచుకృష్ణమనాయుడు, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ జి.మోహన్‌కిషోర్‌నాయుడు, ఎస్సీ వీదిలీప్, ఎస్సీ వికిరణ్ లు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలసిన ఉష



శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారాభువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్ర మంలో భాగంగా తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆమెను నారావారిపల్లెలో తిరుపతి మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉష మర్యాదపూర్వకంగా కలశారు. ఉష మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదలకోసం పోరాటాలకు సిద్దమని పోలీసుకేసులకు భయపడమని భువనేశ్వరికి వివరించినట్లు తెలిపారు.

## జీవనం సంగీతం సాహిత్యంతో...
## ప్రశాంతమైన జీవితాన్ని గడప వచ్చు : భరత్‌శర్మ

పుత్తూరురూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త: విశ్రాంత ఉద్యోగుల జీవనం సంగీతం, సాహిత్యంతో ముడిపడి ఉంటే ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని శతావధాని ఉప్పలదడియం భరత్‌శర్మ పేర్కొన్నారు. పుత్తూరులో ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో శతావధాని ఉప్పలధడియం భరత్‌శర్మ తన 60వ అష్టావధానాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ష్టావధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ విద్యాభవన్ తిరుపతి కేంద్ర సంచాలకులు డా. నడింపల్లి సత్యనారాయణరాజు హాజరయ్యారు. పుత్తూరు, పరిసర ప్రాంతాల్లోని సీనియర్ సిటిజన్స్ హాజరై అష్టావధానాన్ని అద్యంతం ఆసక్తిగా తిలకించారు. తిరుపతికి చెందిన శతావధాని ఉప్పలధడియం భరత్‌శర్మ అష్టావధానికి మరో శతావధాని ఆముదాల మురళి సంచాలకులుగా వ్యవహరించారు. పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరికి ఒంటె రవి, సమస్యకు గండుపల్లి గోవిందయ్య, దత్త పదికి శోభారాజ, న్యస్తాక్షరికి వెంకటరమణ, వర్ణనకు చంద్రశేఖర్‌శర్మ, ఆశువుకు రంగన్న, ఛందోభాషణకు మల్లెల నాగరాజు, అప్రమత్త ప్రసంగానికి పాలూరి బ్రహ్మానందరెడ్డి హాజరై అవధానికి పలు ప్రశ్నలు సంధించారు. కాగా, పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు శతావధాని ఉప్పలధడియం భరత్‌శర్మ తనదైన శైలిలో ధీటుగా పద్యాలతో సమాధానాలను ఇచ్చి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కథా రచయిత ఆర్.సి.కృష్ణస్వామిరాజు, చంద్రబాబు, హైకోర్టు అడ్వకేట్ మెరుపుల మహేష్, విజయ్ కుమార్ పిళ్లై, గాయకులు సోము, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## గత డిఏ బకాయిలు సంగతి తేల్చండి ముఖ్యమంత్రి గారూ!

**-ఎపిసిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి**

శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెరిగి ధరలకు అనుగుణంగా చెల్లించాల్సి న కరువు భత్యానికి సంబందించిన బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎపిసిపిఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేటి వెంకటసుబ్బారెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు. మంగళవారం జరిగిన ముఖ్యనాయకులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 133 ద్వారా 2022 జూలై నుంచి 2023 అక్టోబర్ వరకు 16నెలలు బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని నవంబర్ నెల నుంచి వేతనంతో కలిపి చెల్లిస్తామని ఉత్తర్వులు జారీ చేశారని అయితే గతంలో కడా 2022 జనవరి డిఏకు సంబందించి 18నెలల బకాయిలు ఇంత వరకు ఒక్క పైసా కూడా ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించిన పాపాన పోలేదన్నారు. అలాగే ఇంకా రెండు డిఏలు పెండిం గ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములేనన్న విషయం గుర్తెరిగి వారికి న్యాయబద్ధంగా రావాల్సి న బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. అనారోగ్యం, అత్యవసరమైన కార్యక్రమాల కోసం అని ప్రభుత్వం వద్ద దాచుకున్న సొంత నిధులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని నేటి వరకు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ మరియు ఏపిజీఎల్‌ఐ, సరెండర్‌లీవు, మెడికల్ బిల్లు తదితర ఆర్థిక బకాయిలనన్నింటిని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట దుర్మార్గ పూరితమైన జిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎపిసిపిఎస్‌ఈఏ ఆధ్వర్యంలో కోరారు. ఏకపక్షంగా జిపిఎస్‌కు గవర్నర్ ఆమోదంతో గెజిట్ విడుదల చేయడం అన్నది ప్రభుత్వ నిరంకుశ విధానానికి పరాకాష్ట అని తెలిపారు.



వెంకటగిరి తాలూకా యూనిట్ ఎండిని సలీంనుం కలసిన సుబ్బారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వానికి మంచిబుద్దిని ప్రసాదించాలని విజయవాడ కనకదుర్గమ్మనను ప్రార్ధించినట్లు వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ఎంఎల్‌సిలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి న్యాయబద్దమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఉదృత పోరాటాలు చేయనున్నామన్నారు. వెంకటగిరి తాలూకా యూనిట్ ఎండి సలీం మాట్లాడుతూ ఇంతకు మునుపు మూడు విడతలగా పెట్టిన 30నెలలు డిఏ, అరియర్స్ సిపిఎస్ ఉద్యోగస్తులకు ఇప్పటి వరకు రాలేదని మరో డిఏ, అరియర్స్ సబ్మిట్ కాలేదని ఇప్పుడు ఇచ్చిన డిఏ వాయిదాల ప్రకారం అని చెప్పారన్నారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అదనపు కార్యదర్శి మరియు వెంకటగిరి తాలూకా ఎండి సలీం, ప్రకాష్ మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన భానుప్రకాశ్



పుత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మంగళవారం సాయంత్రం చంద్రగిరి నియోజకవర్గంలోని నారా వారి పల్లెలో టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నగరిలో తనపై వైసిపి నాయకులు దాడి చేసిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. నగరిలో పార్టీ కార్యక్రమాలు విజయ వంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసి జైలులో వుంచారని, రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అక్రమాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరుతున్నాయని ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు మనోధైర్యం కోల్పోకుండా ప్రజల్లోకి వెళ్లి నిజాలు వారికి వివరించాలని భువనేశ్వరి సూచించినట్టు భానుప్రకాశ్ తెలిపారు.

## స్కూళ్లకు సెలవైతే...ఆర్టీసికి కూడా సెలవే

విజయపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త : పాఠశాలలకు సెలవులు వస్తే ఆర్టీసి బస్సులకు కూడా సెలవులు ఇస్తున్నారని దాంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు పుత్తూరులో ఉదయం 5.30 గంటలకు విజయపురం మీదుగా నగరి - కనకమ్మసత్రం వరకూ నడిచే ఆర్టీసి బస్సు సర్వీసు రద్దు అవడంతో ప్రయాణీకులు, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాఠశాలలకు సెలవు వచ్చినపుడల్లా ఈ మార్గంలో తిరిగే ఆర్టీసి బస్సులు తిరగడం లేదని దీనిపై పుత్తూరు డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కైలాసం యాదవ్ తెలిపారు. వున్న రెండు సర్వీసుల్లో తరచూ ఒక సర్వీసును నిలిపివేస్తుండడం వల్ల ఈ సర్వీసును నమ్ముకుని వేచి వుండే ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సైకో పోవాలంటూ కరపత్రాలు దహనం



విజయపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త : సైకో పోవాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు మండల టిడిపి నాయకులు సోమవారం కరపత్రాలు దహనం చేశారు. రాష్ట్రంలో జగనాసుర సంహారం జరుగు తుందని, సైకో పోయి చంద్రబాబు రావాలని పిలుపు నిచ్చారు. మండలం లోని ఇల్లత్తూరు, పాతార్కాడు, మహారాజపురం, పన్నూరు సబ్‌స్టేషన్, నారపరాజుకండ్రిగ గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు కరపత్రాలు దహనం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, నాయకులు బాల సుబ్రమణ్యం రాజు, గుణభూషణమ్మ, మునిభాస్కర్ రాజు, కపిల్, శరత్, మురళి, శివలింగం, శరవణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకరణలో శ్రీమరగధాంబిక



నాగలాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త :సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరాలయంలో శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మంగళవారం మహిషాసుర మర్ధిని అలంకరణలో శ్రీమరగధాంబిక అమ్మవారు భక్తులకు ధర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. ధూప దీప నైవేధ్యాలతో మహాధీపారాధనను నివేదించారు. ఈపూజా కార్యక్ర మాలకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుటుంబ సభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ ఏవియం మునిచంద్రశేఖర్‌రెడ్డి, ఈవో రామచంద్రారెడ్డి, పాలకమండలి సభ్యులు ఆనంద్, మునివేలు, భక్తులు పాల్గొన్నారు.

## భువనేశ్వరిని కలిసిన సత్యవేడు ఇన్‌ఛార్జ్ హెలెన్



సత్యవేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని సత్యవేడు తెదేపా ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలత మంగళవారం నారావారిపల్లెలోని వారి గృహం నందు కలిశారు. యోగక్షేమాలను ఒకరినొకరు అడిగితెలుసుకున్నారు. అధినేత అక్రమ అరెస్ట్ అన్యాయని ప్రస్తావించిన వారు, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి చేయవలసిన కృషిని చర్చించారు. న్యాయమే గెలుస్తుందని, అప్పటి వరకు న్యాయపోరాటం తప్పదని, పార్టీ శ్రేణులను రానున్న ఎన్నికలకు సంసిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

## ఓంశక్తి ఆలయంలో అన్నదానం, వస్త్రదానం



నగరి, అక్టోబరు 24 ప్రభాతవార్త: నగరి పట్టణంలో వెలసిన మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు సహపంక్తి భోజనం అన్నదానం ఏర్పాటు చేశారు. వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నగరి మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం, కుటుంబ సభ్యులతో పాల్గొని వస్త్రదానం కార్యక్రమం పంపిణీ చేశారు. వీరితో పాటు ఉభయ దారులుగా నగరి పట్టణం స్థానిక ప్రముఖులు, భక్తులు రామచంద్రన్, డా. హరీష్, మునిరత్నం, రోహిత్ కుమార్, ఎం.వి.మనోహర్, భూపతినాయుడు, గీతాంజలి హరి, శక్తివేలు తులసిరాం, తనికాచలం, శ్రీరాములురెడ్డి, ఏఎంసీ కస్తూరమ్మ, సరస్వతి నాగరాజు, మంజుల దామోదరం, వెంకట స్వరూప్, వెంకట నదీప్, తేజస్వి, మానస భువనేశ్వరి, రేవతి, రాజశేఖర్, శారద టెక్స్‌టైల్స్ వినోద్‌కుమార్, బాలాజీ స్టూడియో శంకర్, వి.జి.శేఖర్, ప్రకాష్ కుమార్, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

## విజయవంతంగా 52 మందికి కంటి ఆపరేషన్లు



వడమాలపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 52 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు వడమాలపటే పీహెచ్‌సీ డా.చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా 2872 మందిని పరీక్షించి అందులో 97 మందికి ఆరోగ్యశ్రీలో ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమంలో 258 మందిని పరీక్షించి అందులో 52 మందికి అరవింద కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయించి మంగళవారం తిరిగి వారి స్వగ్రామం చేర్చినట్లు చక్రపాణి తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి, సూపర్‌వైజర్ చంద్రమోహన్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రధాన పాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు.

## మున్సిపాలిటిలో విజయదశమి పూజలు



శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ ఎం.రమేష్‌బాబు సారధ్యంలో విజయదశమి సందర్భంగా పూజలు నిర్వహించారు. మంగళవారం పూజలు ఏర్పాటు చేసారు. వేదపండితులువేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా కమిషనర్ రమేష్‌బాబు పూజలు జరిపారు.శ్రీకాళహస్తి పుర ప్రజలకు, సిబ్బందికి అమ్మవారు ఆశీస్సులు కలిగి ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వాహనాలకు పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ పరిపాలనా భవనం సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాకు పాలాభిషేకం



ఏర్పేడు,(శ్రీకాళహస్తి రూరల్),అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పాపానాయుడుపేట ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పునీతమౌతున్నాయి. మంగళవారం పేటలోని షిర్డి సాయిబాబా మందిరంలో విజయదశమి రోజున బాబా సమాధి అయిన పుణ్యతిధి కావటంతో విశేష పూజలు అభిషేకాలు జరిపారు.బాబా పాలరాతి విగ్రహానికి పాలాభిషేకాలు జరిపారు. అర్జున్‌బాబు సారధ్యంలో మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం నిర్వహించారు. అలాగే బాబా ఉత్సవ మూర్తిని గ్రామోత్సవం నిర్వహించారు.

## వాసవి అమ్మవారి సేవలో ఎటిఎస్



శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని బహదూరుపేటలోని ఉప్పువీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. మంగళవారం మంగళాభిషేక దేవి అలంకారం జరిపారు. ఉభయదారులుగా విజనపల్లి సత్యనారాయణమ్మ హాజరుకాగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ పూజల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై పూజలు జరిపారు.సభ్యులు ముచ్చేలి దామోదరరావు,కుందాంరామమోహన్‌రావు,కొండా ప్రభాకర్‌గుప్తా, ముచ్చేలి నాగేశ్వరరావు, కొండా హరీష్, విజన పల్లి చంద్రశేఖర్, అమరా జనార్ధన్‌రావు తదితరులు ఉన్నారు.

## దక్షిణ కాళిమాతకు ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి రూరల్,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళిమాత ఆలయంలో మంగళవారం విజయదశమి సందర్భంగా సంబరాలు జరిపారు.చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, ప్రజలు అమ్మవారి దర్శనానికి వచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో పాటు అలంకారాలు జరిపారు.మహిషాసుర మర్ధని అలంకారం జరిపారు. అన్నదానం ఏర్పాటు చేసారు. తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది.

## భువనేశ్వరమ్మతో కలసి నిజాన్ని గెలిపిద్దాం..!

**టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని**



చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రండి కదలి రండి మన నారా భువనేశ్వరమ్మతో కలసి నిజాన్ని గెలిపిద్దామంటూ టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని పిలుపు నిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నారావారి పల్లిలో బుధవారం నారా భువనశ్వరమ్మ "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రజావ్యతిరేక, నియంత పాలనను ప్రజలకు వివరించడానికి మొదటిసారి నారా భువనేశ్వరి ప్రజాక్షేత్రంలోకి వస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అగరాల వద్ద బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు "నిజం గెలవాలి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిసారి చంద్రగిరి నియోజకవర్గంలో మన అధినాయకుడి అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిజం వైపు నిలబడి గెలిపించాలని కోరారు.

## శ్రీఆనందవల్లి అగస్త్యేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి**



చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: తొండవాడ స్వర్ణముఖీనదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం నుండి శ్రీఆనందవల్లి అగస్త్యేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు వివరాలను వెల్లడించారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ ఆరణలో అర్చకులు నిర్వహించే భూమిపూజతో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు ప్రారంభవుతాయన్నారు. ఉత్సవాలలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి వాహనసేవలు జరుగుతాయన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకాళీకాళభైరవ కళ్యాణం



రామచంద్రాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాయల చెరువు కట్ట క్రింద వెలసియున్న భవానీ జలకంఠేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీకాళీకాళభైరవ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏకవీర సేవా సంస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల సుగంధభరిత పరిమళ పుష్పాలతో, నూతన వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రదాన అర్చకులు వేదమంత్రోఛ్ఛా రణల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నేపథ్యంలోనే సూరావారిపల్లి సమీపంలోని సురభి గోసంక్షణశాలలో 108 మంది యువకులచే జ్యోతుల మహోత్సవాన్ని నిర్వహించారు.

## బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మునెయ్య



రామచంద్రాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:బిజెపి ఓబిసి మోర్చా ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నెడంవారిపల్లికి చెందిన ఎన్.మునెయ్యను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల కృష్ణలు మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను బిజెపి మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు, జిల్లా కార్యదర్శి కాయం హరినాధ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, కిసాన్ మోర్చా కార్యదర్శి ఛండీశ్వర్ రెడ్డి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

## ప్రజాసేవకులు విమర్శించడం బాధాకరం : రసూల్



రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రజా సేవకులైన ఎమ్మెల్యే మధుసూదన్, పవిత్రరెడ్డిలను శ్రీకాళహస్తి నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి విమర్శించడం బాధాకరమని జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ రసూల్ ఘాటుగా స్పందించారు. రేణిగుంట వైసీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మహ్మద్ రసూల్ మాట్లాడుతూ ప్రజల పక్షపాతులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఆయన కుమార్తె వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డిలను రేణిగుంట పంచాలి నగర్, గౌరినగర్ పర్యటనలో బొజ్జల సుధీర్‌రెడ్డి విమర్శించడం బాధాకరమన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల నిర్వాసితులైన దాదాపు 138 బాధితులకు రెండు సెంట్లు భూమి ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మదన్నకు, పవిత్రరెడ్డిలకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వేలాది మందికి ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాన్ పేరుతో ఒక్కరికి ఒక్క సెంటు భూమి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఇదేనా ప్రజా రంజక పాలన అంటూ విమర్శించారు. సమావేశంలో జిల్లా వైసీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిథున్ శాలి, రేణిగుంట పట్టణ వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు రఫీ ఉల్లా, మైనారిటీ నేతలు షబ్బీర్ అహ్మద్, ఇరానీ ఖాదిర్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

**CLASSIFIDS**

● I, **SHAIK AFRIN** (Old Name) R/at Venumbaka (V), Doravarisatram (M), Tirupati Dist., A.P. I have changed my name to **SHAIK AFRINBEE** (New Name ) W/o Shaik Dilpuddin.

# జాతీయ స్థాయిలో, రాష్ట్ర జట్టు ఛాంపియన్ కావాలి : మంత్రి రోజా



పోటీల్లో గెలుపొందిన జట్లతో మంత్రి రోజా

నగరి, అక్టోబరు 24 ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఛాంపియన్ కావాలని మంత్రి రోజా అన్నారు. స్థానిక కేవీకే మైదానంలో మూడు రోజుల పాటు జరిగిన 8వ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిపు పోటీల విజేతలకు ట్రోఫీ బహుకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ అయిన విశాఖ జట్టుకు ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాల్లో నిలిచిన తూర్పు గోదావరి, ప్రకాశం, కర్నూలు జట్లకు, బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ అయిన విశాఖ జట్టుకు ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాల్లో నిలిచిన శ్రీకాకుళం, తూర్పు గోదావరి, గుంటూరు జట్లకు ఆమె ట్రోఫీలను అందించారు. జాతీయ జట్టుకు ఎంపికైన బాల, బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర జట్టు పాల్గొనే జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి విజయకేతం ఎగురవేయాలని ఛాంపియన్లుగా నిలవాలని అన్నారు. రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అన్ని రంగాలు అభివృద్ధి వైపు నడుస్తోందన్నారు. క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఎన్నో పోటీలు నిర్వహిస్తున్నానన్నారు. డిసెంబర్ నుంచి ఆడుదాం ఆంధ్రతో రాష్ట్రమంతా క్రీడా సంబరాలు చేసుకునేందుకు సిద్ధంగా ఉందని ఆ లోపు 8వ అంతర్ జిల్లాల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. నగరిలో నిర్వహించిన పోటీల్లో ఉత్తరాంధ్ర జట్లు ట్రోఫీలను కైవసం చేసుకుందన్నారు. జగనన్న ఎప్పుడు పరిపాలనా రాజధాని వైజాగ్ అన్నారో అప్పటి నుంచి వారు ఎందులోను తగ్గడం లేదని చమత్కరించారు. ప్రతి క్రీడాకారుడు పోటీ పడుతు లక్ష్యాన్ని చేరాలని, పట్టుదలతో కృషితో ముందుకెళ్లాలని సూచించారు. క్రీడలు మెడల్స్‌తో పాటు ఉద్యోగాన్ని, గౌరవాన్ని తెచ్చి పెడుతుందన్నారు. క్రీడాకారులకు తనవంతు సహాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. క్రీడాకారుల మధ్య ఉంటే మండుటెండ కూడా పండు వెన్నలలాంటి అనుభూతిని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయశంకర్‌రెడ్డి, వెంకటరావు, మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం, నగరి, నింద్ర, ఎంపీపీలు భార్గవి, దీప, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా, నగరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు**

బాలుర విభాగంలో వరప్రసాద్, హేమకుమార్, కల్యాణ్‌రాజు(విశాఖ), స్వామి, శివప్రకాష్(ఈస్ట్‌గోదావరి), వినయ్(ప్రకాశం), హుస్సేన్‌బాషా(కర్నూలు), శ్రీను(కృష్ణా), షేక్ మహ్మద్ ముస్తాక్(కడప), భానుప్రకాష్ (చిత్తూరు), బాలికల విభాగంలో రాధా సరస్వతి, హైమావతి, ప్రజ్ఞాసుహాసిని(విశాఖ), గాయత్రి, నందిని (శ్రీకాకుళం), శిరీష, బిందుశ్రీ(ఈస్ట్‌గోదావరి), బసవరాణిల(గుంటూరు), శ్రీలేఖ(కృష్ణా), శశికళ(చిత్తూరు).

## సాంప్రదాయాన్ని చాటిన పంచెకట్టు మహోత్సవం

**-ఉత్సాహంతో ఉరకలు వేసిన యువత**



తిరుపతి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతపు సంప్రదాయ పంచెకట్టు, ప్రస్తుత కంప్యూటర్ ఫ్యాషన్ కాలంలో సరికొత్త సాంకేతిక విజ్ఞానంతో యువత ముందుకు దూసుకెళ్తున్న వైనం జగమెరిగిన సత్యమే. స్పీడ్ యుగానికి తగ్గట్టు ఆహారపు అలవాట్లు, వస్త్రధారణలు, వ్యవహార శైలులు వేగంగా విస్తరించి, యువత పూర్తిగా మార్పుచేసుకున్నారు. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతున్న యువత తెలుగు సంప్రదాయాలను విస్మరించరాదన్నారు. ఈనేపధ్యంలో బంధుమిత్రులు కలయిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ సంప్రదాయ కట్టుబాట్లు విలువలు నేర్పాలన్నారు. అదేవిధంగా ఆడబిడ్డలకు ఓణీల పండుగ చేయాలని, మగపిల్లలకు పంచెకట్టు ఉత్సవం చేయాలని వివరించారు. వారివారి ఇండ్లలోని మగపిల్లలకు ఈ ఉత్సవాన్ని నిర్వహించి వారికి సంప్రదాయాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో పాటూరువెంకటకృష్ణ, భగతక్క, లీలాకృష్ణ, మోహిత్, ఎం.హరి, నాగరింటి గౌతమ్‌కృష్ణ, నరేష్, మహేష్, పవన్‌కుమార్, హేమనాథ్, భరత్, తరుణ్, విష్ణుసాయి, వరుణ్, జయకాంత్, ప్రేమచందు, జ్ఞానేంద్ర, హేమంత్‌లకు తెలుగు సంప్రదాయ పంచెకట్టును ధరింపచేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, కృష్ణమ్మ, రెడ్డమ్మ, కాంతమ్మ, శాంతమ్మ, చిన్నక్క, శివమ్మ, సుజన, నాగభూషణమ్మ, నీలమ్మ, శోభ, అరుణ, కరుణ, వసంతమ్మ, జయంతి, బాలయ్య, సునీత, ప్రనూష, మధు, మహేశ్వరి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు కలశాభిషేకం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో దశమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పది రోజుల పాటు ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఏడాది ఆలయంలో మహిళా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ ఏడాది పట్టణంలోని పలువురు మహిళలు 'భవానీ దీక్ష'ను పాటిస్తూ మాల ధరించారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు జరిపారు. ప్రతి రోజూ అమ్మవారికి దీపారాధన నిర్వహించారు. ప్రతి రోజూ వేకువ జాము నుంచి అమ్మవారికి సహస్రనామార్చన సమర్పించారు. మొదటి రోజు ఏర్పాటు చేసిన కలశాలను ఉద్వాసన గావించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా పూజారి తులశీ శర్మ పూజలు జరిపారు. అమ్మవారికి షోడషాభిషేకాలు జరిపారు. తరువాత విశేష అలంకారాలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు నియోజకవర్గ వైకాపా నాయకురాలు పవిత్రమ్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రత్యేకాహ్వానితులు శ్రీదేవి, ఆలయ పూజారి తులసి శర్మ, చెంగల్‌రాయులు, పరిచారకులు గోవిందశర్మ దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## అంకమ్మగుడిలో 108 గుమ్మడికాయాల పూజ



కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త : దసరా పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని సిద్దవరం గ్రామంలో వెలిసిన అంకమ్మ గుడిలో మాజీ సర్పంచ్ దూవ్వూరు ధ్రువకుమార్ రెడ్డి దంపతులు జాహ్నిలు భక్తుల కు 108 గుమ్మడికాయాలు ఇచ్చి అమ్మవారికి కోట్టించారు. గ్రామ మహిళలు అమ్మవారి గుడి వద్ద అంకమ్మ తల్లిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. అంతకముందు ఆలయంలో ధ్రువకుమార్ రెడ్డి దంపతులు ప్రత్యేక్య పూజలు చేశారు. ఈ అలయంలో అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాడ నమ్మకం.

## సుబ్రహ్మణం సేవలు చిరస్మరణీయం



తిరుపతిటౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త : తిరుపతి పట్టణంలోని రష్ మల్టీ స్పెషల్ హస్పటిల్‌లో శాంతి సుబ్రహ్మణం సేవలను ఏమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణం కొనియాడరు. మంగళవారం శాంతి సుబ్రహ్మణం పదోవ వర్ధంతిని పురస్కరించుకుని అన్న దాన కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళిరించారు. అనంతరం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణం మాట్లాడుతూ నగరంలో రష్ ఆసుపత్రికి మంచి పేరు రావడానికి ఆమె ఏంతో కృషి చేశారని, ఏంతోగానో సేవలు అందించారని పేర్కొన్నారు. ఆమె వర్దింతిని పురస్కరించుకొని ఏటా ఏన్నో సేవా కార్యక్రమాలు చేస్తు ఉంటడం ఏంతో అభినిందనీయమన్నారు.

## సాంప్రదాయబద్ధంగా ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు



తడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తడ మండలంలోని వివిధ గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాంప్ర దాయబద్ధంగా ముగిశాయి. మంగళవారంతో దసరా సంబరాలు పూర్తి చేశారు. వాటంబేడులోని ప్రసన్న విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి గ్రామోత్స వం నిర్వహించారు. ఇక్కడ విశాలాక్షి అమ్మవారిని పార్వతీ పరమేశ్వరీదేవి అలంకారంతో పూజించారు. దుర్గాష్టమి, మహాన వమి, విజయదశమి పర్వదినాల సందర్భంగా మండల పరిధిలోని బోడిలింగాలపాడు, చినమాంబట్టు, పాటిమిట్ట ఆలయాల్లో శరన్నవరాత్రికి మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పూజలు చేశారు. పలుచోట్ల దీపాలు వెలిగించారు. ఈ సారి పల్లెల్లోనూ శరన్నవరాత్రి ఉత్స వాల సందడి కనిపించింది.

## 28న చంద్రగ్రహణంతో... కాణిపాకం ఆలయం మూసివేత

కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: చంద్రగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ఆలయాన్ని ఈనెల 28న మూసి వేస్తున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశు తెలిపారు. ఈనెల 28న రాత్రి 1.05 గంటలకు చంద్రగ్రహణం సంభవిస్తున్నట్లు తెలిపారు. దీనితో ఈనెల 28న సాయంత్రం 5 గంటల నుండి ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలను మూసివేస్తున్నట్లు తెలిపారు. తిరిగి గ్రహణానంతరం 29న ఉదయం 4 గంటలకు ఆలయాలు తెరచి ఆలయశుద్ధి, పుణ్యాహావాచనం, గ్రహణ శాంతి అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా ఆలయంలో ఉదయం 11 గంటలకు స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఉదయం 11 గంటల నుండి జరిగే అన్ని రకాల ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఈఓ వెంకటేశు తెలిపారు.

## "నిజం గెలవాలి" మీ వెంటే మేము : భువనేశ్వరికి పుష్పావతి ఆత్మస్థైర్యం



తిరుపతి, అక్టోబర్ 24ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల నేపధ్యంలో అధినేత సతీమణి నారా భువనేశ్వరి చేపడుతున్న "నిజం గెలవాలి"కి జనం మద్దతు ఉంటుందని టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతి యాదవ్ తెలిపారు. పార్టీశ్రేణులు, అభిమానులంతా మీవెంట మేము మీకు అండగా ఉంటామని పుష్పావతియాదవ్ భువనేశ్వరిని కలిసి ఆత్మస్థైర్యం కల్పించారు. మంగళవారం సాయంత్రం నారావారిపల్లిలో కలిసి దుశ్శాలువతో సన్మానించారు.

## కాణిపాకంలో భారీగా వాహన పూజలు

**-కిక్కిరిసిన వాహన పూజామండపం**



కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: విజయదశమి సందర్భంగా బుధవారం కాణిపాకం ఆలయంలో సోమ మంగళ వారాల్లో వాహనపూజలు భారీగా జరిగాయి. నూతన వాహనాలను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆవాహనాలను మొట మొదటగా విఘ్నానాయకుడైన గణనాధుని చెంత పూజలు నిర్వహించు కుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసంతో పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే విజయ దశమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తమ ద్విచ క్రవాహనాలు, కార్లు, వ్యాన్లు, ఆటోలు, లారీలు తదితర వాహనాలను తీసుకువచ్చి కాణిపాకంలో పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో వాహనాలను తీసుకువచ్చి భక్తులు పూజలు నిర్వహించుకున్నట్లు తెలుస్తోంది. దీనితో కాణిపాకంలోని వాటర్ సర్వీసు సెంటర్లు సైతం వాహనాలతో కికి ర్రిసాయి. అలాగే పూజల నిమిత్తం వచ్చిన వాహనాలు వాహనపూజా మండపంలో బారులు తీరాయి. పూజల కోసం భక్తులు వేచివుండాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితో వాహన పూజా మండపంలో అదనపు అర్చకులు, సిబ్బందిని ఆలయ అధికారులు నియమించి వాహనాలకు త్వరితగతిన పూజలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే వాహన పూజా మండపం వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వాహన పూజలు కోసం వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి రావడంతో ఆలయంలో భక్తులు రద్దీ నెలకొంది.

## నల్ల బజారులో చౌక బియ్యం... డీలర్లు వద్ద గుడౌన్ అధికారులు దళారులు కోనుగోలు

**-పత్తాలేని విజేలేన్స్, ఎన్‌పోర్సుమెంట్ ఆధికారులు**

వెంకటగిరిరూరల్ ఆక్టోబర్ 24ప్రభాతవార్త: పేద ప్రజానీకానికి మూడు పుటల కడుపు నిండా తిండి కోరత లేకుండా సామన్యలకు సైతం అందుబాటులో ఉండేవిదంగా ప్రభుత్వం చౌక దుకాణాలల్లో కిలో బియ్యం 1 రూపాయి పధకం కోందరు డీలర్లు దళారులు పాలిట కల్పతరువుగా మారింది. వెంకటగిరి డక్కిలి, బాలాయపల్లి మండాలల్లో కోందరు డీలర్లు పేదలకు పంపిణి చేయ కుండా అధిక ధరలకు నల్ల బజారులో దళారులతో అధికారులు కుమ్మకై అమ్ముకోని సోమ్ము చేసుకోంటున్నరనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా రైస్ గుడౌన్‌లో సైతం అధికారులు దళారులు డీలర్లు కు ఇవ్వాల్సిన బియ్యం పూర్తి స్ధాయిలో ఇవ్వకుండా నిలపుకోని గుడన్ నుంచి బ్లాక్ మార్కెట్‌కు చౌకదుకాణాలు బియ్యం తరలిస్తున్నరనే విమర్శులు ఉన్నాయి.. అయితే రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు విక్రయంచక ముందే కోందరు డీలర్లు తమకువచ్చిన బియ్యం బ్లాక్ మార్కెట్‌లో అమ్మకోంటున్నారని అరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండాలల్లో సమారు 127 చౌక దుకాణాలు ఉన్నాయి. కోంత మంది డిలర్లు వద్ద 5నుంచి 10 బస్తాలు బియ్యం గైడౌన్‌లోనే నిలుపుకోని వారికి 1 కేజి 10 నుంచి 12 రూపాయులు డబ్బులు చెల్లించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నరని గుసగసలు వినిపిస్తున్నాయి. కోందరు డీలర్లు పై కేసులు ఉన్న వారికే మరల షాపులు అప్పగించడం వల్ల పేదలకు అందవల్సిన చౌక బియ్యం ఇతర రాష్ట్రలు దాటి దళారులకు జేబులు నింపుతున్నాయి. అంతే కాకుండా కోందరు డీలర్లు కు దళారులే ప్రతి నేల డిడిలు చెల్లిస్తున్నరనే విమర్శులు ఉన్నాయి. నాయుడు పేట, సూళ్ళురుపేట, తిరుపతి కి చెందిన దళారులు తమ వ్యాపారం ముడు పువ్వులు ఆరు కాయులుగా వ్యాపారం సాగిస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్న చర్యలు తీసుకోవల్సి విజేలేన్స్, ఎన్‌పోర్సు మెంట్ ఆధికారులు పత్తలేకుండా పోవడంతో చౌక బియ్యం ఎల్లలు దాటి ఇరత రాష్ట్రలకు తరలిపోతున్నాయి. దీంతో సామన్య మానవులుకు చౌక బియ్యం దోరకడమే కష్టంగా మారింది. ఇప్పటికైన సంబందిత ఉన్నతాదికారులు చోరవ తీసుకోని వెంకటగిరి డక్కిలి, బాలాయపల్లి మండలల్లో చౌక బియ్యం వ్యాపారం చేస్తున్న డీలర్లు పై మరియు గుడౌన్ లో వ్యాపారం చేస్తున్న అధికారుల పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్ధానికులు కోరున్నారు.

## ప్రజలందరికీ స్వామి ఆశీస్సులుండాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



తిరుమల, అక్టోబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలేశుని ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో కుటుంబంతో కలిసి కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## అన్నపూర్ణేసదాపూర్ణే..శంకర:ప్రాణవల్లభీ..



పుంగనూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని కోనేటి వద్ద వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం లోని శ్రీఅన్నపూర్ణాదేవికి తొమ్మిది రోజులుగా పట్టణానికి చెందిన మహిళలు నిర్వహిస్తున్న లక్షకుంకుమార్చనలు మంగళవారం ముగిసాయి. ఆలయ ప్రధానార్చకులు సుబ్బన్నస్వామి, రాముస్వామిల అధ్వర్య ంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో భాగంగా తొమ్మిదిరోజుల పాటూ తొమ్మిది వందల మంది ముత్తైదువలు నిత్యం సాయంత్రాలు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. ఏటా దసరా సందర్భంగా నిర్వహించే ఈ ఉత్స వాలు ఈదఫా మరింత వైభవంగా నిర్వహించారు. అన్నపూర్ణే సదాపూర్ణే శంకర:ప్రాణవల్లభీ, జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం, భిక్షాందేహీచ పార్వతీ, మాతాచ పార్వతీదేవి, పితలాదేవో మహేశ్వర:బాంధవ శివభక్తాచ, త్రైలోక్యం భువనత్రయం అంటూ అమ్మవారికి ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమాలను బాలాజీ, వెంకటేష్ తదితరులు పర్యవేక్షించారు.

## శత్రువుల్ని జయించే... శక్తినివ్వమని వేడుకున్నా : మంత్రి రోజా



తిరుమల, అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి: : రాష్ట్రంలో శత్రువుల్ని జయించే శక్తిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఇవ్వాలని దేవుడ్ని వేడుకున్నానని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. బ్రహ్మోత్స వాలు బ్రహ్మాండంగా, సంతోషంగా నిర్వహించారని, లక్షలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించారని అన్నారు. అందరికీ మంచిజరగాలని ,విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి రోజా మంగళవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు.

## "మహిషాసుర మర్ధిని" అలంకరణలో "దశమ దుర్గ"

**వైభవంగా "ఉగ్రప్రత్యంగిరాదేవత" నవరాత్రి ఉత్సవాలు**



చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: తొండవాడ గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న శ్రీ ఉగ్రప్రత్యంగిరాదేవతా పీఠంలో దేవీ నవరాత్రి మహోత్స వాలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో దశమ దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పీఠాధిపతి సూరి స్వామి ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు అమ్మవారికి అభిషేకం నిర్వహించి, విశేష అలంకరణ గావించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అమ్మవారి సన్నిధిలో మహిషాసుర మర్ధిని హోమం, శమీ పూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి మ్రొక్కులు తీర్చుకున్నారు.

## చిద్రూపే పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ...!



బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 24 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గంగమ్మ ఆలయంలో శరవన్నవరాత్రుల ముగింపును పురష్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో సరా ్వంగ సుందరంగా అలంకరించారు. ఉదయాన్నే అమ్మవారి ఆలయంలో అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో గంగమ్మను రాజరాజేశ్వరీదేవిగా అలంకరించారు. అమ్మవారి ఆలయ ఆవరణంలో నిర్వహించిన హోమాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. చండీ, గణపతిహోమాల ప్రాముఖ్యతను తెలుపుతూ వేదపండితులు హోమ కార్యక్రమాలను నిర్వహించారు. వాయల్పాడు మండలం జర్రావారిపల్లికి చెందిన రఘురామిరెడ్డి, శ్రీదేవి, వంశీప్రియ, సౌమిత్‌రెడ్డిలు ఉభయదారులుగా వ్యవహరించారు. వారికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని పలు దేవాలయాల్లో దసరా మహోత్స వాలు ఘనంగా ముగిశాయి.

## శ్రీశక్తి పీఠంలో పూర్ణాహుతితో ముగిసిన దశరా ఉత్సవాలు



రామచంద్రాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో మంగళవారం పూర్ణాహుతితో దశరా ఉత్స వాలకు ముగింపు పలికారు. ఇందులో భాగంగా కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్దేశ్వరానందమహాభారతి స్వామి వారు, మంత్ర మహేశ్వరీ రమ్యానంద భారతిలు శ్వేత వారాహిదేవికి శ్రీ మరకతశక్తి కాళీమాతకు సుగంధభరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పీఠం ప్రాంగణంలోని యాగశాలలో వివిధ సుగంధభరిత ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతితో దశరా ఉత్స వాలను ముగించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి మేయర్ శిరీషా స్వామి వారి ఆశీస్సులు పొందారు.



విజయదశమి సందర్భంగా కాణిపాక వినాయకస్వామి వారి ఆయలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఛైర్మన్, ఆలయాధికారులు. (ప్రభాతవార్త- కాణిపాకం)